# ఎగ్జిట్ పోల్ ఏదైనా
# కూటమికి ఎదురులేదు

| Survey Name | MP | | MLA | | |
|---|---|---|---|---|---|
| | TDP+JSP+BJP | YSRCP | TDP+JSP+BJP | YSRCP | KEEN |
| India Today - Axis My India | 21-23 | 2-4 | | | |
| Todays Chanikya | 19-25 | 00-06 | | | |
| India TV | 19-23 | 03-05 | | | |
| Republic - P-MARQ | 14 | 11 | | | |
| ABP - Cvoter | 21-25 | 00-04 | | | |
| News X | 18 | 07 | | | |
| News18 | 19-22 | 5-8 | | | |
| RISE | 17-20 | 07-10 | 113-122 | 48-60 | |
| KK Survey | | | 161 | 14 | |
| BIG TV | | | 106-119 | 56-69 | |
| Peoples Pulse | 20-22 | 03-05 | 130 | 45 | |
| Pioneer | 20 | 05 | 144 | 31 | |
| Pulse Today | 19-20 | 05-06 | 121-129 | 46-54 | |
| Chanakya Stratagies | 17-18 | 06-07 | 114 | 39 | 22 |
| Survey Factory | | | 111 | 64 | |
| Prism | | | 115 | 60 | |
| S-GED | | | 139 | 36 | |
| Chanakya X | 18 | 07 | 109 | 47 | 19 |
| Janagalam | | | 118 | 57 | |
| NFOPL | | | 104-110 | 65-71 | |
| SAN | | | 127 | 48 | |
| National Family | 15-18 | 01-10 | | | |
| Ring 2 Poll | 14-17 | 08 | | | |
| NDT | 17-20 | 05-08 | | | |
| AP Connect | 20 | 05 | | | |
| Poll Plus | 20 | 05 | | | |

చైతన్యరథం

# ఎగ్జిట్ పోల్స్

# ఎన్డీయే కూటమి ప్రభంజనం



- చంద్రబాబే ముఖ్యమంత్రి అన్న రాష్ట్ర ప్రజలు
- కూటమికి 106 నుండి 161 శాసనసభ సీట్లు లభించే అవకాశాలు
- తెదేపాకు అసెంబ్లీలో స్పష్టమైన మెజార్టీ సంకేతాలు
- 13ఉమ్మడి జిల్లాలకు 11 జిల్లాల్లో కూటమి భారీ ఆధిక్యం
- 15 నుంచి మొత్తం 25 లోక్ సభ సీట్లలో గెలుపు సూచనలు
- రాష్ట్రంలో కూటమిదే విజయమన్న దాదాపు 20 సర్వేలు

రాష్ట్రంలో గత ఐదేళ్లుగా విలయతాండవం చేసిన జగన్‌రెడ్డి పాలనకు తెరపడనున్నదని శనివారం సాయంత్రం వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు స్పష్టం చేశాయి. జగన్‌రెడ్డి విధ్వంసక, అరాచక, విద్వేష పూరిత, అసమర్థ, అవినీతి పాలనకు బలైన నవ్యాంధ్ర పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటూ తెదేపా-భాజపా-జనసేన కూటమికి ఈ ఎన్నికల్లో భారీగా మద్దతిచ్చినట్లు పలు ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి.

పలు సర్వే సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ కూటమికి కనీసంగా 106 శాసనసభ స్థానాలు, గరిష్ఠంగా 161లభించే అవకాశాలు న్నాయని వెల్లడించాయి. ఇందులో.. తెదేపాకు 175 సీట్లతో కూడిన రాష్ట్ర శాసనసభలో స్పష్టమైన మెజార్టీ లభించే అవ కాశం ఉన్నట్లు కూడా పలు సర్వేలు తెలిపాయి. 8 సర్వేలు కూటమికి కనీసంగా 120 స్థానాలు లభించ నున్నట్లు వెల్లడించాయి.

శాసనసభ ఎన్నికలకు సంబంధించి దాదాపు 30 సంస్థలు ఎగ్జిట్ పోల్స్ నిర్వహిం చగా అందులో 20 కూటమి విజయం సాధించనున్నట్లు స్పష్టం చేశాయి. ఇందులో పీపుల్స్ పల్స్, పయనీర్ పోల్ స్ట్రాటజీస్, చాణక్య ఎక్స్, పల్స్ టుడే, అదాన్ మీడియా సర్వే, రిపబ్లిక్ మేట్రిజ్ వంటి ప్రముఖ సంస్థలు ఉండటం విశేషం.

వైసీపీ అనుకూల ఫలితాలను వెల్లడించిన సంస్థల్లో ఆరా,ఆత్మ సాక్షి మాత్రమే కొంతమేర గుర్తింపు కలిగి ఉన్నాయి. వైసీపీకి 94 నుండి 104 అసెంబ్లీ సీట్లు లభించే అవకాశం ఉందని 'ఆరా' వెల్లడించగా, అధి కార పార్టీకి 98 నుంచి 116 సీట్లు దక్కే అవకాశం ఉన్నట్లు 'ఆత్మసాక్షి' సంకేతాలిచ్చింది.

## రాయలసీమలో కూటమి ముందంజ

రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లోని 11 జిల్లాల్లో కూటమి భారీ ఆధిక్యాన్ని ప్రదర్శించ నుంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలనుబట్టి రాయలసీమలో కూటమి మంచి ప్రదర్శన కనబరచినట్లు వెల్లడైంది. గత ఎన్నికల్లో రాయలసీమలోని నాలుగు జిల్లాల్లోని 52 శాసనసభ సీట్లల్లో తెదేపా కేవలం 3 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో సీను తిరగబడినట్లు స్పష్టమౌతోంది.

ఉమ్మడి శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో కూటమి భారీ విజయాలను నమోదు చేయనున్నట్లు ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. విజయనగరం, కడప జిల్లాల్లో కూటమి,అధికార వైసీపీ పార్టీలు దాదాపు చెరి సమానంగా శాసనసభ స్థానాలను గెలుచు కోనున్నట్లు ఎగ్జిట్ పోల్స్ సూచించాయి.

## లోక్‌సభ బరిలోనూ కూటమి జోరు

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి 20 సంస్థలు ఎగ్జిట్ పోల్స్ చేపట్టగా అందులో 14 సర్వేఫలితాలు కూటమి ఘన విజయాన్ని సూచించాయి. ఆయా ఫలితాల సూచనల మేరకు కూటమికి కనిష్టంగా 15 నుంచి గరిష్టంగా 25లోక్‌సభ సీట్లు లభించే అవకాశం ఉంది. 6 సర్వేలు మాత్రమే అధికార వైసీపీకి ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందని తెలిపాయి.

ప్రఖ్యాత జాతీయ స్థాయి సర్వే సంస్థలైన సీ ఓటర్, ఇండియా టీవీ, ఏబీపీ టీవీ, మనీ కంట్రోల్, సీఎన్‌ఎక్స్ వంటి సంస్థలు లోక్ సభ ఎన్నికల్లో కూటమి భారీ విజయాన్ని సాధిస్తుందని వెల్లడించాయి. శాసనసభ ఎన్నికల్లో అధికార వైసీపీకి విజయావకాశాలు ఉన్నా యని సూచించిన ఆత్మసాక్షి సంస్థ కూడా రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కూటమి 16-17 సీట్లు గెలుచుకునే అవకాశం ఉన్నట్లు తెలపటం గమనార్హం.

లోక్‌సభ గెలుపు అంచనాల్లో వైసీపీకి అను కూలంగా 4సర్వే ఫలితాలు వెల్లడికాగా.. అందులో రెండు సర్వేలు టీవీ 9, ఎన్‌టీవీ నిర్వహించినవి. కొంచెంగుర్తింపు కలిగిన ఆరా సంస్థ వైసీపీ 13 నుంచి 15 లోక్ సభ సీట్లు గెలిచే అవకాశాలున్నాయని వెల్లడించింది.

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ వివరాలు - కూటమి గెలుపు అంచనాలు

| క్రస | సర్వే సంస్థ | కూటమి | వైసీపీ |
|---|---|---|---|
| 1 | కేకే సర్వే | 161 | 14 |
| 2 | పయొనీర్ పోల్ స్ట్రాటజీ | 144 | 31 |
| 3 | ఎస్-జీఈడీ | 139 | 36 |
| 4 | ఆదాన్ మీడియా | 131 | 44 |
| 5 | పీపుల్స్ పల్స్ | 111-135 | 45-60 |
| 6 | రిపబ్లిక్ మేట్రిజ్ | 118-133 | 43-48 |
| 7 | పల్స్ టుడే | 121-129 | 46-54 |
| 8 | ఎస్ఏఎస్ | 127 | 48 |
| 9 | ఎన్‌ఎఫ్‌జీఏఎల్ | 104-110 | 65-71 |
| 10 | హెచ్ ఎంఆర్ | 120 | 50-60 |
| 11 | రింగ్ 2 పోల్ | 115 | 60 |
| 12 | చాణక్య ఎస్ | 114-125 | 39-49 |
| 13 | జనగళం | 113-122 | 44-57 |
| 14 | సర్వే ఫ్యాక్టరీ | 111 | 64 |
| 15 | ప్రిజమ్ | 110 | 60 |
| 16 | రైజ్ | 108-124 | 48-66 |
| 17 | బిగ్ టీవీ | 106-119 | 56-69 |

### రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో కూటమి గెలుచుకునే స్థానాల వివరాలు

| క్రస | సర్వే సంస్థ | కూటమి | వైసీపీ |
|---|---|---|---|
| 1 | సీ ఓటర్ | 21-25 | 0-4 |
| 2 | ఏబీపీ | 21-25 | 0-4 |
| 3 | టీవీ సర్వే | 19-23 | 2-6 |
| 4 | సీఎన్ఎక్స్ | 17-23 | 2-8 |
| 5 | పీపుల్స్ పల్స్ | 17-21 | 3-5 |
| 6 | ఇండియా టీవీ | 20-22 | 3-5 |
| 7 | ఏపీ కనెక్ట్ | 20 | 5 |
| 8 | పోల్ పల్స్ | 20 | 5 |
| 9 | మనీ కంట్రోల్ | 19-20 | 5-6 |
| 10 | పల్స్ టుడే | 19-20 | 5-6 |
| 11 | అదాన్ మీడియా సర్వే | 18 | 7 |
| 12 | నేషనల్ ఫ్యామిలీ | 15-18 | 7-10 |
| 13 | ఆత్మసాక్షి | 16-17 | 8-9 |
| 14 | న్యూస్ ఎక్స్ | 15 | 10 |

# వైసీపీకి ఝలక్!

- సీఈసీ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు
- పోస్టల్ బ్యాలెట్లపై వైసీపీ పిటిషన్ కొట్టేసిన న్యాయస్థానం




అమరావతి: పోస్టల్ బ్యాలెట్ల అంశంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫారంపై ఆర్వో సంతకం ఉంటే సరిపోతుందని, స్టాంపు, హెూదా లేకపోయినా ఫర్వాలేదన్న ఈసీ ఉత్తర్వులను సమర్థిస్తూ ఏపీ హైకోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ఈసీ ఉత్తర్వులను సవాలు చేస్తూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టి వేసింది. సీఈసీ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఏపీలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సమయంలో ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫారం- 13ఏ'పై అటెస్టింగ్ అధికారి పేరు, హెూదా, సీలు లేకపోయినా పర్వాలేదు, ఆ అధికారి సంతకం ఉంటే చాలు, వాటిని పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేస్తూ సీఈసీ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులో వైసీపీ వ్యాజ్యం వేసింది. ఈ వ్యాజ్యంలో శుక్రవారమే ఇరువర్గాల వాదనలు పూర్తికావటంతో శనివారానికి తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది. ఈ మేరకు పిటిషనర్ వాదనలు తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. సీలుపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన వివరణతో న్యాయస్థానం ఏకీభవించింది. సీఈసీ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ వైసీపీ పిటిషన్‌ను హై కోర్టు తోసిపుచ్చింది. ఈ పరిణామంతో వైసీపీకి గట్టి షాక్ తగిలినట్లయ్యింది.

పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయకుండా ఆపలేకపోయాం.. కనీసం ఆ ఓట్లను చెల్లకుండా చేద్దామని వైసీపీ తాపత్రయపడింది. రిటర్నింగ్ అఫీసర్లను అడ్డం పెట్టుకుని సీల్ లేకుండా పెద్ద ఎత్తున ఓట్లను బ్యాలెట్ బాక్సుల్లో వేయించారు. చాలా చోట్ల రిటర్నింగ్ అధికారులు సంతకం చేసినా, సీల్ వేయలేదు. కొన్ని చోట్ల హెూదా రాయలేదు. దీంతో వైసీపీ నేతలు ఇక ఆ ఓట్లు చెల్లవనుకున్నారు. కానీ తీరా సీలు లేకపోయినా చెల్లుతాయని ఈసీ ఉత్తర్వులు ఇవ్వడంతో వైసీపీ నేతలు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో ఆదుపుతప్పి తప్పి మాట్లాడుతున్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో అలజడులు రేపుతామని.. ఘర్షణలు జరిగితే ఈసీదే బాధ్యతని చెబుతున్నారు. అంతేనా అసలు రూల్స్ పాటించే వాళ్లు కౌంటింగ్ కేంద్రాలకు రావద్దని సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి సెలవిచ్చారు. గొడవలు పెట్టుకునే వారే వెళ్లాలని సలహాలు కూడా ఇచ్చారు. అంటే సీలు లేని పోస్టల్ బ్యాలెట్స్ చెల్లవంటూ వాదించాలనేది ఆయన సూచన. ఈ విషయంలో గొడవలకు దిగి కౌంటింగ్‌ను అడ్డుకోవాలనేది సజ్జల మాటల్లోని అంతరార్థం. అయితే కౌంటింగ్ కేంద్రాల్లో గొడవలు చేస్తే తీసుకెళ్లి జైల్లో వేస్తామని సీఈవో గట్టిగానే వార్నింగ్ ఇచ్చారు. ఇక్కడ విషయం ఏమిటంటే వైసీపీ కేవలం పోస్టల్ బ్యాలెట్ బాక్సుల్లో పడిన ఉద్యోగుల ఓట్ల గురించే ఆలోచిస్తోంది. వారి కుటుంబసభ్యులు.. ఎన్నికల విధుల్లో పాల్గొనని ఉద్యోగులు.. వారి కుటుంబసభ్యులు ఎటు ఓటు వేసి ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మొత్తం 5,39,187 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయితే వాటిలో ప్రభుత్వ ఉద్యోలవే 4,44,216 ఓట్లున్నాయి.

**ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ వివరాలు:**

| | | |
|---|---|---|
| టీచర్లు | - | 1,60,000 |
| పోలీస్‌లు | - | 1,30,000 |
| రెవిన్యూ అధికారులు | - | 60,000 |
| సచివాలయం ఉద్యోగులు | - | 50,000 |
| ఇతర శాఖ ఉద్యోగులు | - | 44,216 |

**మొత్తం పోస్టల్ బ్యాలెట్లు: 4,44,216**

**అదనపు పోస్టల్ బ్యాలెట్/ హెూం ఓటింగ్ వివరాలు:**

| | | |
|---|---|---|
| వృద్ధులు | - | 13,755 |
| ఎమర్జెన్సీ కార్మికులు | - | 27,100 |
| వికలాంగులు | - | 12,718 |
| సర్వీస్ ఓటర్లు | - | 41,398 |
| మొత్తం | - | 94,971 |

**మొత్తం బ్యాలెట్లు : 5,39,187ఓట్లు.**

# హ్యాట్రిక్ దిశగా ప్రధాని నరేంద్ర మోదీ

- నెహ్రూ, వాజ్‌పేయి రికార్డును సమం చేయనున్న మోదీ
- ఎన్డీయే కూటమిదే భారీ విజయమన్న ఎగ్జిట్ పోల్స్
- గత ఎన్నికలకు మించి ఈసారి ఫలితాలు
- ఎన్డీయేకు 350కి పైగా సీట్లు
- దక్షిణాదిన బీజేపీకి పెరగనున్న సీట్లు

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ హ్యాట్రిక్ విజయం దిశగా పయనిస్తున్నారు. 2024 సాధారణ ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమిదే భారీ విజయమని శనివారం రాత్రి వివిధ సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ తేల్చేశాయి. ఎగ్జిట్ పోల్స్ వెల్లడించిన అన్ని సంస్థలు కూడా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి రాబోతోందని తెలిపాయి. ఎన్డీయే కూటమికి 350కి పైగా సీట్లు వస్తాయని వెల్లడించాయి. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఇండియా కూటమికి 130 నుండి 160 సీట్లలోపు మాత్రమే వస్తాయని తెలిపాయి. ఇక ఇతరులు 30 నుండి 50 సీట్లలో గెలవనున్నారు. శనివారంతో దేశవ్యాప్తంగా ఏడు దశల్లో జరిగిన పోలింగ్ ముగిసింది. గత ఎన్నికలలతో పోల్చుకుంటే కొంత పోలింగ్ శాతం తగ్గినప్పటికీ ఫలితాల్లో ఎటువంటి మార్పు ఉండదని అర్థమైపోయింది. మూడోసారి కూడా మోదీ తన పట్టును నిలుపుకున్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి 303 సీట్లు రాగా ఎన్డీయే కూటమికి 347 సీట్లు ఉన్నాయి. కాగా ఈసారి ఎన్నికల్లో ఇంతకంటే ఎక్కువే వస్తాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. 360 నుండి 375 వరకు ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చే అవకాశం ఉందని వెల్లడించాయి. సింగిల్‌గా బీజేపీకి కూడా ఈసారి 303 సీట్లు కన్నా అదనంగా వచ్చే అవకాశముంది.

## నెహ్రూ, వాజ్‌పేయి రికార్డును సమం చేయనున్న ప్రధాని మోదీ

మూడు సార్లు వరుసగా గెలిచి ప్రధాని పదవిని చేపట్టిన వ్యక్తుల్లో ప్రథమ ప్రధాని నెహ్రూ, అటల్ బిహారీ వాజ్‌పేయి తర్వాత ఆ రికార్డును సమం చేసిన వ్యక్తిగా ప్రధాని మోదీ చరిత్ర పుటలకు ఎక్కనున్నారు. అయితే నెహ్రూ వరుసగా 1952, 1957, 1962 ఎన్నికల్లో నెగ్గినప్పటికీ మూడోసారి పూర్తి కాలం పదవిని నిర్వహించకుండానే మధ్యలోనే 1964లో చనిపోయారు. మరోవైపు అటల్ బిహారీ వాజ్‌పేయి వరుసగా 1996, 1998, 1999 ఎన్నికల్లో గెలిచినప్పటికీ మొదటి రెండు టర్మ్‌లు చాలా తక్కువ కాలానికే పదవిని కోల్పోయారు. మూడో టర్మ్‌లో మాత్రమే ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేశారు. మరోవైపు ఇందిరా గాంధీ కూడా మూడు సార్లు ప్రధాన మంత్రి పదవికి చేపట్టినప్పటికీ ఆమె వరుస ఎన్నికల్లో గెలవలేకపోయారు. ఆమె 1967, 1971 తర్వాత 1980 ఎన్నికల్లో గెలిచారు. 1977 లో జరిగిన ఎన్నికల్లో ఆమె నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ జనతా కూటమి చేతిలో ఓటమి పాలయ్యింది. మూడోసారి ప్రధానిగా హ్యాట్రిక్ కొట్టబోతున్న నరేంద్ర మోదీ ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకుంటే వరుసగా మూడు సార్లు గెలిచి 15 ఏళ్లు పాటు ఏకధాటిగా ప్రధానిగా పరిపాలించిన నేతగా అరుదైన రికార్డును సొంతం చేసుకుంటారు.



## పెరగనున్న ఎన్డీయే బలం

వివిధ వార్తా సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్ ఫలితాల ప్రకారం ఈసారి ఎన్నికల తర్వాత ఎన్డీయే బలం గత ఎన్నికల కన్నా అదనంగా పెరగనుంది. గత ఎన్నికల్లో ఎన్డీయే బలం 347 కాగా ఈసారి ఎన్డీయేలోకి టీడీపీ, జెడి(ఎస్) లాంటి పెద్ద పార్టీలతోపాటు కొన్ని చిన్న, చిన్న పార్టీలు కూడా భాగస్వాములుగా చేరడంతో పార్టీల సంఖ్య పరంగానే కాక సీట్ల రూపంలోనూ ఎన్డీయే బలం పెరగనుంది. వివిధ సంస్థల ఎగ్జిట్ పోల్స్‌ను పరిశీలిస్తే అన్ని సంస్థలు కూడా ఎన్డీయేకు గత ఎన్నికల కంటే అధికంగానే సీట్లు వస్తాయని అంచనా వేశాయి. కనీసంగా ఎన్డీటీవీ అంచనా ప్రకారం 357 సీట్లు ఎన్డీయేకు రానుండగా అత్యధికంగా ఇండియా టుడే - యాక్సిస్ మై ఇండియా సర్వే ప్రకారం 401 సీట్లు వరకు రావచ్చునని అంచనా వేశాయి. ఇక రిపబ్లిక్ టీవీ ప్రకారం ఎన్డీయేకు 364, టైమ్స్ నౌ-ఈటీజీ ప్రకారం 358, ఎబీపీ-సీ ఓటర్ సర్వే ప్రకారం 369, రిపబ్లిక్ టీవీ ప్రకారం 364 సీట్లు కనీసంగా వస్తాయని అంచనా వేశారు. అయితే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో 30కిపైగా ప్రతిపక్ష పార్టీలన్నీ జట్టు కట్టి ఇండియా కూటమిగా బరిలోకి దిగాయి. ఈ కూటమిలో ఎంతో కొంత ప్రభావం చూపుతుందని భావించారు. కానీ ప్రధాని మోదీ చరిష్మా ముందు ఇండియా కూటమి నిలువలేకపోయిందని ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

## ఫలించిన మోదీ పాచిక... దక్షిణాదిలో ఎన్డీయేకు పెరగనున్న సీట్లు

ఇప్పటికే ఉత్తరాదిలో గట్టి పునాది వేసుకున్న బీజేపీ దక్షిణాదిలోనూ పట్టు తెచ్చుకోవాలని ఈసారి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ఈ ప్రాంతంపై దృష్టి పెట్టారు. దక్షిణాదిలో ఉన్న మొత్తం 130 సీట్లలో గత ఎన్నికల్లో బీజేపీకి 32 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఎఐడిఎంకే ఒక సీటుతో కలిపి ఎన్డీయే బలం 33 సీట్లుగా ఉన్నాయి. బీజేపీకి దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాల్లో కర్నాటకలో 28, తెలంగాణలో నాలుగు సీట్లు మాత్రమే ఉన్నాయి. కానీ మోదీ ప్రభావంతో ఈసారి దక్షిణాదిలో బిజేపీకి సీట్లు పెరగనున్నాయి. ఇటు ఎన్డీయేలోకి టీడీపీ, జెడిఎస్ చేరడంతో కూటమి బలం కూడా భారీగా పెరగనుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఈసారి కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో బీజేపీ బోణీ కొడుతుందని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. అలాగే కర్నాటకలో గత ఎన్నికల్లో వచ్చిన సీట్లను నిలుపుకోవడం తోపాటు తెలంగాణాలో సీట్ల సంఖ్య రెట్టింపు అవుతుందని తెలిపాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి టీడీపీ బలంతో స్వీప్ చేస్తుందని వెల్లడించాయి. టీడీపీకి 13 నుండి 15 సీట్లు, బీజేపికి నాలుగు నుండి ఆరు సీట్లు, జనసేనకు రెండు సీట్లు లభిస్తాయని ఎగ్జిట్ పోల్స్‌లో చాలా సంస్థలు వెల్లడించాయి. మొత్తంగా ఈసారి ఎన్డీయేకు దక్షిణాదిలో 55 నుండి 65 సీట్లు లభిస్తాయని తెలిపాయి.

## కాంగ్రెస్‌కు కేరళనే దిక్కు

తాము మూడెంకెల స్థానాలను దాటుతామని కాంగ్రెస్ పార్టీ గొప్పగా చెప్పుకున్నప్పటికీ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను బట్టి చూస్తే పెద్ద పుంజుకున్నట్లు కనిపించడం లేదు. ఒక్క కేరళ రాష్ట్రంలోనే కాంగ్రెస్‌కు అత్యధికంగా 17 సీట్లు వరకు రావచ్చొని అంచనా వేశారు. ఇక పంజాబ్‌లోనూ కొంతమేరకు సీట్లు వచ్చే అవకాశముంది. ఇండియా కూటమిగా తమిళనాడులో 36 నుండి 39 సీట్లు సాధించే అవకాశముండగా ఇక్కడ కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో వచ్చిన సీట్ల కన్నా ఒకటి రెండు తగ్గవచ్చు. మహారాష్ట్రలోనూ నాలుగు నుండి ఆరు సీట్లు వరకు కాంగ్రెస్ గెలుచుకోగలదని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. ఇక ఉత్తరాది రాష్ట్రాలన్నింటిలోనూ కాంగ్రెస్ పార్టీ పెద్దగా కోలుకోలేదని తెలిపాయి. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్, చత్తీస్‌ఘర్, బీహార్ రాష్ట్రాలన్నింటిలోనూ బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి స్వీప్ చేయనుంది. పశ్చిమ బెంగాల్లోనూ బీజేపీ 23 నుండి 26 సీట్లు వరకు గెలుచుకుంటుందని పలు సంస్థలు వెల్లడించాయి.

### ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు

| సంస్థ | ఎన్డీయే | ఇండియా | ఇతరులు |
|---|---|---|---|
| ఎన్‌డిటివి | 357 | 148 | 38 |
| రిపబ్లిక్ టివి-మార్టిజ్ | 368 | 139 | 64 |
| టైమ్స్ నౌ-ఈటీజీ | 358 | 132 | 53 |
| ఏబీపీ-సీ ఓటర్ | 369 | 163 | 11 |
| ఇండియాటుడే | 401 | 131 | 11 |

## తెదేపా జాతీయ కార్యాలయంలో సంబరాలు

ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు కూటమికి అనుకూలంగా రావడంతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సంబరాలు ఘనంగా జరిగాయి. శాసనమండలి సభ్యులు అశోక్ బాబు సంతోషంగా అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ...కూటమి ప్రభంజనం సృష్టించనుందన్నారు. మెజారిటీ ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు ఎన్డీఏ కూటమికి అనుకూలంగా వచ్చాయి. జూన్ 4న వెలువడే ఫలితాల్లో కూడా కూటమే విజయభేరి మోగించబోతుంది. జనం నాడి ఏంటో ఎగ్జిట్‌పోల్స్ లోనే తేలిపోయింది. ఎగ్జిట్‌పోల్స్‌చూసి రాష్ట్రం విడిచి పారిపోవడానికి వైసీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు.



# తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ పోటా పోటీ!

**మూడోస్థానంలో బీఆర్ఎస్**
**ఎగ్జిట్‌పోల్ అంచనాలు**

హైదరాబాద్: తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్, భాజపా మధ్య తీవ్రమైన పోటీ ఉన్నట్లుగా సర్వేలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 6 నుంచి 9 స్థానాల్లో విజయ దుందుభి మోగించబోతోందని మెజారిటీ సర్వే సంస్థలు అంచనా వేశాయి. మరోవైపు భాజపా కూడా ఇదే స్థాయిలో స్థానాలు గెలుచుకుంటుందని అంచనా వేస్తున్నాయి భారాస 0-1 సీట్లకు పడిపోనుందని జోస్యం చెప్పాయి. ఆరా, ఇండియా టీవీ, పీపుల్స్ పల్స్, ఏబీపీ-సీ ఓటర్, ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ సంస్థలు కాంగ్రెస్, భాజపా మధ్య నువ్వానేనా అని పోటీ ఉన్నట్లు తేల్చాయి. జన్‌కీ బాత్ మాత్రం భాజపాకు అత్యధిక స్థానాలు వస్తాయని పేర్కొంది. ఎంఐఎం పార్టీకి హైదరాబాద్ స్థానం మళ్లీ దక్కుతుందని అన్ని సర్వేలు చెప్పడం గమనార్హం.

2019 ఎన్నికల్లో మొత్తం 17 స్థానాలకు గాను భారాస 9 ఎంపీ స్థానాల్లో గెలుపొందింది. భాజపా 4, కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం సాధించాయి. గత నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో మెజారిటీ ఎంపీ స్థానాలు తామే సాధిస్తామని కాంగ్రెస్ మొదటి నుంచీ ధీమాతో ఉంది. అయితే భాజపా అనూహ్యంగా పుంజుకున్నట్లు తెలుస్తోంది. గతంలో వచ్చిన స్థానాల కన్నా ఈసారి ఏమాత్రం తగ్గవని భారాస భావించింది.

### తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్

| | కాంగ్రెస్ | భారాస | భాజపా | ఎంఐఎం | ఇతరులు |
|---|---|---|---|---|---|
| ఆరా | 7 - 8 | 0 | 8 - 9 | 1 | 0 |
| ఇండియా టీవీ - సీఎన్ఎక్స్ | 6 - 8 | 0 - 1 | 8 - 10 | 1 | 0 |
| పీపుల్స్ పల్స్ | 7 - 9 | 0 - 1 | 6 - 8 | 1 | 0 |
| ఏబీపీ - సీ ఓటర్ | 7 - 9 | 0 | 7 -9 | 1 | 0 |
| జన్‌కీ బాత్ | 4 - 7 | 0 - 1 | 9 - 12 | 1 | 0 |
| న్యూస్ 18 | 5 - 8 | 2 - 5 | 7 - 10 | 0 - 1 | 0 |

# విజయవాడలో డయేరియా మరణాలు ఆందోళనకరం

## ప్రభుత్వ యంత్రాంగం వెంటనే సమస్యపై దృష్టిపెట్టాలి: చంద్రబాబు



అమరావతి: విజయవాడలో డయేరియాతో వారం రోజుల వ్యవధిలో 9 మంది చనిపోవడంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. డయేరియా బారిన పడి ఇప్పటి వరకు 9 మంది చనిపోగా..బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కలుషిత నీటి సరఫరా కారణంగానే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందని..దీనిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారని అధికారులు చెప్పడం సరికాదన్నారు. కలుషిత నీటి గురించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

### 9కి చేరిన మృతుల సంఖ్య

విజయవాడ: నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రబలిన అతిసారం అదుపులోకి రాలేదు. అతిసార లక్షణాలతో మృతి చెందిన వారి సంఖ్య 9కి చేరుకుంది. మొగల్రాజపురంలో గల్లా కోటేశ్వరరావు(60) అనే వృద్ధుడు వాంతులు, విరేచనాలతో శనివారం మృతి చెందాడు. ఇప్పటికే డయేరియా లక్షణాలతో మొగల్రాజపురం, పాయకాపురంలో ఎనిమిది మంది మృతి చెందారు. విజయవాడ నగరంలో డయేరియా బారిన పడి గత ఐదు రోజుల్లో తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. వందల మంది ఆసుపత్రి పాలయ్యారు.

ఒక్క మొగల్రాజపురంలోనే ఇప్పటివరకు ఆరుగురు విరేచనాలతో మృతి చెందారు. పాయకాపురం, అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో వారం వ్యవధిలో ఇద్దరు మహిళలు, ఒకబాలుడు మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇంత తీవ్రత ఉన్నా, వైద్యారోగ్యశాఖ ప్రత్యేక శిబిరాలు పెట్టలేదు. మొగల్రాజపురంలోని సీపీఎం కార్యాలయంలో ఆరు పడకలను ఏర్పాటుచేసి వారి సౌజన్యంతో చికిత్స అందిస్తోంది. దాదాపు 250 మంది రక్తనమూనాలు సేకరించామని చెబుతున్నా... ఇంతవరకు ఒక్కదాని ఫలితమూ ప్రకటించలేదు.



ఆంధ్రప్రదేశ్‌లో గెలుపు

## ఎన్డీఏ కూటమిదే

- ఎమ్మెల్యే స్వామి

టంగుటూరు : ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమిదే గెలుపని తెలుగుదేశం పార్టీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి జోష్యం చెప్పారు. కొండేపి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య శనివారం తిరుమలలో కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొండేపి ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని విధాల ప్రయత్నాలు చేసినా ప్రజలు ఎన్డీఏ కూటమికే మద్దతు పలికారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లో ప్రజా ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్, చిత్తూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి గురజాల జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సజ్జలపై ఎఫ్ఐఆర్‌తో షాక్‌లో వైసీపీ నేతలు

- అది జీర్ణించుకోలేకే సాక్షిలో చంద్రబాబుపై తప్పుడు రాతలు
- దమ్ముంటే చంద్రబాబుపై ఫిర్యాదు చేసుకోవచ్చు
- సొంత పత్రికలో ఇష్టం వచ్చినట్లు రాయడం సిగ్గుచేటు
- సాక్షిపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు
- తప్పుడు రాతలకు, వైసీపీ నేతల తప్పుడు పనులకు గుణపాఠం తప్పదు
- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు స్పష్టీకరణ



అమరావతి(చైతన్యరథం): సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు అవడం, వైసీపీ నేతలు ఓటమి తప్పదనే నిస్పృహలో ఉండటంతో కార్యకర్తల్లో మనోధైర్యం నింపేందుకు జగన్ రెడ్డి సొంత పత్రిక సాక్షిలో చంద్రబాబుపై తప్పుడు రాతలకు పూనుకున్నారని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్లూ మీడియాలో వార్తలు చూస్తుంటే వైసీపీ నేతలు పూర్తిగా దిగజారి పోయారని పిస్తోందని విమర్శించారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రాత్రిని పగలు... పగలుని రాత్రి అని రాయడం ఎంత అబద్ధమో ఆ విధంగానే రాస్తున్నారు. చీఫ్ కౌంటింగ్ ఏజెంట్ల సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు రాకుండానే వచ్చినట్లు తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు. చంద్రబాబు హైదరబాద్‌లో ఉన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రావాల్సి ఉండగా అనారోగ్యంతో ఆయన రాలేదు. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఐఏఎస్ కృష్ణయ్య, మాజీ సెర్ప్ సీఈఓ. కృష్ణమోహన్, మాజీ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, నేను ఆ సమావేశంలో పాల్గొని కౌంటింగ్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేసి, వారి సందేహాలను నివృత్తి చేశాం. వాస్తవం ఆ విధంగా ఉంటే ఆ సమావేశంలో చంద్రబాబు మాట్లాడినట్లుగా సాక్షి పత్రికలో తప్పుడు రాతలు రాయటం వారి నీచ మనస్తత్వానికి నిదర్శన మని అశోక్‌బాబు దుయ్యబట్టారు.

### దిగజారుడు రాతలు

వైసీపీ కౌంటింగ్ ఏజెంట్ల సమావేశంలో నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదని, అడ్డగోలుగా వాదించి తిరగబడమని సజ్జల చెప్పడం ఆయన అహంకార పూరిత వైఖరికి నిదర్శం. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన సజ్జల మీద టీడీపీ నేతలు ఫిర్యాదు చేస్తే పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయటం వైసీపీ నేతలకు మతిభ్రమించింది.

దానిని తట్టుకోలేక సాక్షిలో తప్పుడు రాతలు రాస్తున్నారు. ఇంత కంటే దిగ జారుడు తనం లేదు. సజ్జలకు దమ్ముంటే చంద్రబాబు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడారని పోలీసులకు ఫిర్యాదు చేసు కోవచ్చు. సజ్జల పతనం మొదలయింది. వైసీపీ ఇక ఉండదని జగన్‌కు కూడా అర్థం అయ్యింది. అయినా వైసీపీ నేతలలో మాత్రం ఇంకా మార్పు రాలేదు.. జూన్ 4 తరువాతే వారిలో మార్పు మొదలవుతుందని అశోక్‌బాబు అన్నారు.

### ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు

సాక్షిమీద ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశాం. చంద్రబాబు నాయుడు హాజరు కాని సమావేశానికి ఆయన వచ్చి మాట్లాడినట్లు రాయడం కంటే సిగ్గుమాలిన చర్య ఇంకోకటి లేదు. కచ్చితంగా వైసీపీ నేతలు ప్రతి పాపానికి మూల్యం చెల్లించుకుంటారు. టీడీపీ నేతలను పెట్టిన ఇబ్బందులకు తప్పకుండా గుణపాఠం ఉంటుంది. చేతిలో పత్రిక ఉందని ఇష్టం వచ్చినట్లు రాయడం సిగ్గుచేటు. ఓటమి భయంతో ఇష్టం వచ్చినట్లు కథనాలు రాసుకుని శ్రేణులు చేజారకుండా కాపాడుకోవాలని చూస్తున్నారని అశోక్‌బాబు తప్పుబట్టారు.

### దర్యాప్తు ప్రారంభమయింది: గూడపాటి

న్యాయవాది గుడపాటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సజ్జలపై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేయాల్సిందిగా ఆధారాలతో సహా ఫిర్యాదు ఇచ్చామన్నారు. దాని ఆధారంగా తాడేపల్లి స్టేషన్ ఆఫీసర్ ఆర్పీ యాక్ట్ 153ఏ, 505 క్లాజ్ 2, 125 కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదుచేసి కేసు దర్యాప్తు ప్రారంభించారు. సాక్ష్యాల కోసం మాకు ఫోన్ చేసి మా నుండి వాంగ్మూలం కూడా తీసుకున్నారని తెలిపారు.

# పిన్నెల్లి నుంచి ప్రాణహాని

- ఆయన అరెస్ట్‌పై హైకోర్టు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయండి
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన బాధితుడు శేషగిరిరావు
- తీవ్రనేరాల్లోనూ బెయిల్ ఇవ్వటంపై అభ్యంతరం
- కౌంటింగ్ రోజు పిన్నెల్లి బయట ఉంటే హింస ప్రజ్వరిల్లుతుందని ఆందోళన



న్యూఢిల్లీ: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాల్సిదిగా పోలీసులకు ఆదేశించాలంటూ బాధితుడు నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉందని, ఆయన అరెస్ట్‌పై హైకోర్టు ఇచ్చిన మినహాయింపు ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో శనివారం నంబూరి పిటిషన్ దాఖలు చేశారు. మే 13వ తేదీన పోలింగ్ రోజున మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ బూత్‌లో ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేశారని, అనంతరం తనపై దాడి చేశారని బాధితుడు శేషగిరిరావు పేర్కొన్నారు. ఈవీఎం పగల కొట్టిన ఘటనలో ఈనెల 6వ తేదీ వరకు పిన్నెల్లిని అరెస్టు చేయవద్దని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొట్టి వేయాలని శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ రోజు హింసకు పాల్పడిన ఎమ్మెల్యే.. కౌంటింగ్ రోజు కూడా హింసకుపాల్పడే ప్రమాదం ఉందని బాధితుడు శేషగిరిరావు ఆందోళన వ్యక్తంచేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అలాగే ఈవీఎం పగలకొట్టిన ఘటనపై మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈవీఎంను పగలకొట్టిన ఘటనలో పక్కా సాక్ష్యాలు ఉన్నా, సీసీ కెమెరా రికార్డులు ఉన్నప్పటికీ స్థానిక వీఆర్వో.. ఎమ్మెల్యే పేరు, ఆయన అనుచరుల పేర్లు కూడా లేకుండా గుర్తు తెలియని వ్యక్తులంటూ కేసు పెట్టి ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరించారని శేషగిరిరావు పేర్కొన్నారు. ఈ విషయాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ముందస్తు బెయిల్ ఇచ్చిందని తెలిపారు.

హత్యాయత్నం, ఈవీఎం పగలకొట్టిన ఘటనలు రెండూ తీవ్రమైన నేరాలయినప్పటికీ బెయిల్‌మంజూరు చేయడం ఆందోళన కలిగి స్తోందన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉన్నందున... భద్రత కల్పించాలని, రెండు కేసుల్లో ఇచ్చిన అరెస్టు మినహాయింపును రద్దుచేయాలని ధర్మాసనానికి విజ్ఞప్తిచేశారు. మాచర్ల నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎవరూ స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని, పిన్నెల్లి లేకపోయినా...ఆయన ఏజంట్ ద్వారా అయినా కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించే అవకాశం ఉందన్నారు. పిన్నెల్లి స్వయంగా కౌంటింగ్ దగ్గర ఉంటే మళ్ళీ హింస ప్రజ్వరిల్లే ప్రమాదం ఉందని శేషగిరిరావు పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భయానక వాతావరణం నెలకొని ఉందని, పిన్నెల్లి బయట ఉంటే.. అది ఇంకాపెరిగే ప్రమాదం ఉందని బాధితుడు శేషగిరి రావు తెలిపారు. కౌంటింగ్ రోజు పిన్నెల్లి బయట ఉంటే మాచర్ల అంతాహింసాత్మక ఘటనలతో అట్టుడికే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, గత నెల 13న ఎన్నికల హింసకు పాల్పడిన ఆధారాలు స్పష్టంగా ఉన్నా...హైకోర్టు వాటిని పట్టించుకోకుండా... అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చిందని పిటిషనర్ మరొకసారి విజ్ఞప్తి చేశారు. కాగా బాధితుడు శేషగిరిరావు దాఖలుచేసిన రెండు పిటిషన్లపై ఈ నెల 3న సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

# అధికారం అండతో పేదల భూములు కొట్టేసే కుట్ర

- విశాఖ భూ దందా సూత్రధారి సీఎస్‌పై ఏసీబీ కేసు నమోదు చేయాలి
- ఆరోపణలు వస్తే నిరూపించుకోకుండా బెదిరింపులు
- కౌంటింగ్ సక్రమంగా జరగాలంటే సీఎస్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలి
- భూ మాయపై విచారణకు గవర్నర్ ఆదేశించాలి
- టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య డిమాండ్



అమరావతి(చైతన్యరథం):దాదాపు రూ. 2వేల కోట్లు విలువ చేసే పేదల భూములను పెద్దసారుగా చెప్ప బడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), ఆయన కుమారుడు, వారి బినామీలు కొట్టే సేందుకు యత్నిస్తున్నారని... దానిని ప్రశ్నించిన జనసేన నేత మూర్తియాదవ్‌ను బెదిరిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. భూ దందా ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్‌రెడ్డి సీఎస్‌గా కొన సాగితే 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదన్నారు. భూ దందాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎస్‌పై రాష్ట్ర గవర్నర్ వెంటనే విచారణకు ఆదేశించాలని డిమాండ్‌చేశారు. సీఎస్ పదవి నుండి జవహర్‌రెడ్డిని తక్షణం తప్పించాలని ఎలక్షన్ కమిషన్‌కు ఆయన విజ్ఞప్తిచేశారు.

సీఎస్ భూ దందాపై ఏసీబీ వెంటనే సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంగళ గిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ ఈ భూ దందాలో ప్రముఖంగా వినిపిస్తున్న ఈ త్రిలోక్ అనే వ్యక్తి ఎవరని ప్రశ్నించారు. విశాఖ కలెక్టర్ మల్లికార్జున, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిలకు ఇతను ఎలా తెలుసు. తెలిస్తే ఎలా తెలుసో, ఎవరు పరిచయం చేశారో చెప్పాలి. పెద్దసారా, ఆయన తనయుడా ఎవరు పరిచయం చేశారు. పేదల భూములను కొట్టేయడానికి త్రిలోక్‌ను పంపారా? పేదల భూములను అప్పనంగా అతి తక్కువ ధరకే ఎలా కాజేశారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను అక్రమంగా ఎలా రిజిస్ట్రేషన్ చేసు కున్నారు? కార్తిక అప్పల పైడమ్మ అనే మహిళ భూమిని తక్కువ ధరకు కొట్టేసి రిజిస్ట్రేషన్ చేయించ కున్న తీరే వీరి భూ దందాకు నిదర్శనమని వర్ల వివరించారు.

## గవర్నర్ విచారణకు ఆదేశించాలి

అధికారులపై ఆరోపణలు వస్తే పాలనా యంత్రాంగం,ఏసీబీ చూస్తూ చూస్తూ ఊరుకుంటుందా? వెంటనే విచారణ జరిపిస్తారు. విశాఖ బూ కుంభకోణంలో ఇప్పుడు వేళ్లన్నీ సీఎస్ వైపు చూపిస్తున్నాయి. గవర్నర్ వెంటనే సీఎస్‌పై విచారణకు ఆదేశించాలి.. సీఎస్ పదవినుండి జవహర్‌రెడ్డి పక్కనపెట్టాలి. భూ దందాపై ఏసీబీ చీఫ్ వెంటనే సుమోటో కేసు నమోదు చేయాలి. ఏసీబీలో నిజాయతీపరుడైన అధికారికి ఆ కేసును అప్ప గించాలి.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎస్ అధికారంలో ఉంటే ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదు. కౌంటింగ్ ప్రక్రియకు సీఎస్‌ను దూరంగా ఉంచాలి. కౌంటింగ్‌కు సంబంధించిన ఏ ఒక్క ప్రకటన సీఎస్ చేయడానికి వీలు లేకుండా చూడాలి. వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకొని సీఎస్‌ను పదవి నుండి తొలగించి ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేలా చూడాలని వర్ల కోరారు.

## సీబీఐ విచారణ జరిపించాలి

గతంలో అసైన్డ్ పట్టాలు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీల భూముల దగ్గరకు వెళ్లి సీఎస్ చూసి వస్తారు. తరువాత త్రిలోక్ ముఠా గద్దలాగా అక్కడ వాలి పేదలను ప్రలోభ పెట్టి, భయపెట్టి భూములను కొట్టేస్తున్నారు. రాష్ట్ర పాలనా బాధ్యతలు చూసే అత్యున్నత అధికారి ఇలా చేయటం సబబేనా? ఇటీవల త్రిలోక్ ముఠా భూముల్లో కంచె వేయడానికి వెళితే రైతులు తిరగబడ్డారు.

సీఎస్‌ను కూడా బూతులు తిట్టారని వార్తలు వస్తే ఎందుకు స్పందించడంలేదు. తప్పు చేయకుంటే ఎందుకు ఖండించడంలేదు? సీఎస్ పేరు చెప్పి భూకబ్జాల ముఠా పేట్రేగి పోతున్నారని వార్తలు వస్తుంటే జవహర్ రెడ్డి ఎందుకు నోరు మెదపరు? ఈ భూ దందాపై గవర్నర్ పూర్తి విచారణకు ఆదేశించాలి. సీబీఐతో గానీ,హైకోర్టు సిట్టింగ్ జడ్జితో గాని విచారణ చేపట్టి భూ దందాలో ఉన్న కుట్రదారులందరిని బయట పెట్టి కటకటాల్లోకి నెట్టాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# ఒక కేసు తేలితే.. మరో కేసు

## న్యాయం కోసం పోరాడుతూనే ఉన్నా: ఏబీవీ



విజయవాడ: చేయని తప్పులకు కేసులు పెట్టి వేధిస్తుంటే గత ఐదేళ్లుగా న్యాయం కోసం పోరాడుతూనే ఉన్నానని పదవీ విరమణ చేసిన ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రాథమిక సాక్ష్యాలు చాలా కీలకమన్నారు. పదవీ విరమణ అనంతరం శనివారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. అది చాలా సులువుగా పరిష్కారమయ్యే కేసన్నారు. ఇప్పటికీ ఆ కేసు విచారణ కోర్టులో నడుస్తోంది కాబట్టి పూర్తిగా మాట్లాకూడదన్నారు. 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీలోకి రావడానికి తాను కారణం కాదన్నారు. అది రాజకీయ కోణంలో జరిగిన ప్రక్రియ అని... తనకేంటి సంబంధమని ప్రశ్నించారు.

2019 తరువాత తన విషయంలో ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయన్నారు. తన తప్పు ఉంటే సారీ చెప్పి, శిక్షకు కూడా సిద్ధం అయ్యేవాడినన్నారు. చేయని తప్పుకు తనను వేధిస్తుండటంతో పోరాటం చేయాలని భావించానని స్పష్టం చేశారు. ఇప్పటికీ న్యాయస్థానంలో తన పోరాటం కొనసాగుతూనే ఉందన్నారు. పోరాటంలో తనకు లక్షల మంది మానసికంగా అండగా నిలిచారన్నారు. వారు ఇచ్చిన నైతిక మద్దతు తనలో మనోస్థైర్యం నింపిందన్నారు. పోరాడే కొద్దీ ఇంకా కొత్త కొత్త కేసులు పెట్టారని వెల్లడించారు. దాంతో నాలో మరింత కసి పెరిగింది. నాలాంటోళ్లు కూడా జరిగిన తప్పులపై పోరాటం చేయకపోతే ఎవరు ముందుకు వస్తారు? నాకు ఎదురైన ఇబ్బందులపై తప్పక పోరాటం చేయాల్సి వచ్చింది. ఇంత కాలం నాకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం పోరాడుతూనే ఉన్నా. పరిపాలన వ్యవస్థలో అనేక రూల్స్ ఉంటాయి. వాటిని పట్టించుకోకుండా ఆరోపణలు చేసి విచారణ పేరుతో కాలయాపన చేశారు. ఆ సమయంలో నేను కూడా ఏమీ చేయలేని పరిస్థితి. ఒక కేసు తేలాలంటే ఎన్నో సంవత్సరాలు పడుతుంది. ఒక కేసు తేలితే... వెంటనే ఇంకొక కేసు పెట్టి విచారణ అన్నారు. ఎవరో అనామకుడు.. రెండో శనివారం నామీద ఆరోపణలు చేస్తారు. అర్ధరాత్రి సీఎం పేషీ నుంచి వార్త బయటకు వదులుతారు... పేపర్‌లో పబ్లిష్ చేస్తారు. ఇలాంటి ఆధారం లేని కేసులతో నేను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా. నా మీద కేసులపై పేజీలకు పేజీలు వార్తలు వండివారుస్తారు. విచారణకు మాత్రం హాజరుకారు. మా డిపార్ట్‌మెంట్‌లో కొంతమంది అబద్ధాలు చెప్పి ఉండవచ్చు. అదే వాస్తవం అనుకుని నన్ను టార్గెట్ చేసుకుని కేసులు పెట్టారు. నాయకుడు అనే వాడికి నిజానిజాలను విశ్లేషించుకునే గుణం ఉండాలి. అసలు నేను ఏం తప్పు చేశానో.. మీ అధినేతను అడిగి చెప్పండని ఒక వైసీపీ నాయకుడికి చెప్పా. ఆ నాయకుడు ఆ అంశాన్ని అక్కడ చెప్పే ధైర్యం కూడా చేయలేదు. అందరి జీవితాలు ఒకేలా సాగవు... అనుకోని సవాళ్లు ఎదురవుతాయి. అనూహ్యంగా మలుపులు తిరిగినా నేను ఎదుర్కొన్నాను. ఈ ఐదేళ్లు నాకు జరిగిన అన్యాయంపై పోరాడాను. నా శేష జీవితంలో ప్రజలు, సమాజం కోసం స్పందిస్తూ ఉంటానని ఏబీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

# గద్దె దిగేముందూ జనంపై కరెంటు చార్జీల భారం

## జగన్ రెడ్డిపై టీడీపీ వాణిజ్య విభాగం నేత దూండి రాకేష్ ధ్వజం

- అరాచక పాలన ముగిసింది
- వైసీపీ నేతల కలలో కూడా చంద్రబాబే
- చంద్రబాబు ఎక్కడికి వెళితే జోగికెందుకు?
- అందరి లెక్కలూ తేలుస్తాం



అమరావతి(చైతన్యరథం): ఐదేళ్లుగా పదేపదే విద్యుత్‌ఛార్జీల పెంచి ప్రజలపై పెనుభారం మోపిన జగన్‌రెడ్డి అధికారం నుండి దిగిపోయే సమయంలో కూడా మరోసారి కరెంట్ బిల్లులు పెంచి జనం నడ్డి విరిచాడని, వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టాడని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండి రాకేష్ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సొమ్ములతో హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ ప్రజలను అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్‌రెడ్డి అరాచక పాలనకు జనం ముగింపు పలికారన్నారు. ఓటమి ఖాయమని తేలటంతో వైసీపీ నాయకులకు చేసిన తప్పులన్నీ కళ్ల ముందు మెదులుతూ భయంతో వణుకుతున్నారు. భవిష్యత్ ఏంటో తెలియక మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి గుళ్ల చుట్టూ తిరుగుతున్నాడని రాకేష్ ఎద్దేవా చేశారు.

విదేశాల నుండి తిరిగి వచ్చిన జగన్ మొట్టికాయలు వేయడంతో మంత్రి జోగి రమేష్ ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబు బాబు పర్యటన వివరాలు బయట పెట్టాలని, లోకేష్ ఎక్కడికి వెళ్లాడో చెప్పాలని అడుగుతున్నాడు. వాళ్లు ఎక్కడికి వెళ్లారో అడగటానికి జోగి రమేష్ ఎవరు? ఆయనకేంటి సంబంధం. మీ నాయకుడు ఎక్కడానికి వెళ్లినా కోర్టుకు సమాధానం చెప్పుకోవాలి. మా నాయకుడు ఎవరికి చెప్పుకోవాల్సిన అవసరం లేదు. మీ నాయకుడు గతంలో దావోస్ వెళతానని చెప్పి ఎక్కడికి వెళ్లాడో మీరే సమాధానం చెప్పాలి. లండన్ వెళుతున్న జగన్ రెడ్డి విమానం గాల్లోనే గిరగిర తిరిగి ఆమ్‌స్టర్‌డామ్ ఎయిర్‌పోర్ట్‌లో ఎందుకు ఆగింది. చంద్రబాబు, లోకేష్ గురించి మాట్లాడే ముందు మీ నాయకుడు పాస్‌పోర్టులు ఎక్కడ ఉన్నాయో చూసుకోవాలని జోగి రమేష్‌ను రాకేష్ ఎద్దేవా చేశారు.

### వైసీపీ నేతల కలలో కూడా చంద్రబాబే..

ఓటమి భయంతో జనాలకు పక్కదారి పట్టించడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నేతలకు నిద్ర కూడా పట్టకుండా కలలో కూడా చంద్రబాబే వస్తున్నారు. లోకేష్ రెడ్‌బుక్‌లో వీళ్ల పేర్లన్నీ ఉన్నాయి. ప్రజల సొమ్ములతో జగన్‌రెడ్డి ఐదేళ్లుగా పబ్బం గడిపాడు. వేల కోట్లు అప్పులు చేశాడు. పక్కనే పది కిలోమీటర్ల దూరానికి కూడా హెలికాప్టర్ వాడి ప్రజలు సొమ్ములు దుర్వినియోగం చేశాడు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాడు. ఒక వేలు చంద్రబాబువైపు చూపిస్తే మిగిలిన నాలుగు వేళ్లు మీవైపే చూపిస్తాయి. వైసీపీ నేతలు ఇది తెలుసుకోవాలి. జగన్ లాగా 36 కేసులు మా నాయకుడిపై లేవు.. మీ లాగా కోర్టుల అనుమతి తీసుకుని విదేశాలకు వెళ్లాల్సిన అవసరం మా నాయకుడికి లేదు. మీకు లాగా ఒక దేశానికి వెళ్తామని మరోదేశానికి దొంగదారిన వెళ్లి పబ్బం గడుపుకోవాల్సిన అవసరం మా నాయకుడికి లేదు. నాలుగురోజులు ఆగితే అందరి లెక్కలు తేలుతాయి.

సత్రాల ఆస్తులు అమ్ముకున్న దౌర్భాగ్యుడు జోగి. వైసీపీ నాయకులు జగన్‌రెడ్డి ఉచ్చులో పడితే మూల్యం చెల్లించుకుంటారు. జనం ఓట్లతో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో గెలవబోతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. చట్టాలను అతిక్రమించిన వారికి, వ్యవస్థలను నాశనం చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతాం. వ్యాపారస్తుల ఇబ్బందులన్నింటినీ చంద్రబాబు సరిచేస్తారని రాకేష్ భరోసా ఇచ్చారు.

# సాక్షిలో తప్పుడు రాతలు

- సమాజంలో చిచ్చు పెడుతున్న ఆ పత్రిక ఎడిటర్ మురళి
- వెంటనే న్యాయపరమైన చర్యలు తీసుకోండి
- ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు గూడపాటి ఫిర్యాదు

అమరావతి,చైతన్యరథం: ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారాన్ని చేసేందుకు సాక్షి పత్రిక ఎడిటర్ వి.మురళి వైసీపీ పార్టీ నేతలతో కలిసి కుట్ర పన్నారని హైకోర్ట్ అడ్వకేట్ గూడపాటి లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఈనెల ఒకటో తేదీన సాక్షి పత్రికలో చంద్రబాబుకు వ్యతిరేకంగా తప్పుడు వార్తను ప్రచురించారని, కౌంటింగ్ ప్రక్రియను అపహాస్యం చేసేందుకు వైసీపీ పోలింగ్ ఏజెంట్లతో వాదనకు దిగాలని, ఆ తర్వాత వాళ్లతో గొడవపడి వారిని బయటకు పంపించాలని చంద్రబాబు టీడీపీ పోలింగ్ ఏజెంట్లకు చెప్పినట్లు తప్పుడు వార్తను ప్రచురించారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు టీడీపీ కౌంటింగ్ ఏజెంట్లకు వర్క్‌షాపు జరిగింది వాస్తవమని, అయితే ఆ వర్క్‌షాపులో ప్రత్యక్షంగా గానీ, వర్చువల్‌గా గానీ చంద్రబాబు పాల్గొనలేదని చెప్పారు. చంద్రబాబు నేరుగా టీడీపీ కౌంటింగ్ ఏజెంట్లను ఎలాంటి సలహాలనూ ఇవ్వలేదన్నారు. అయినప్పటికీ ఆయన అనని మాటలను అన్నట్లుగా ప్రచురించారని, ప్రజల మధ్య ద్వేషాలను పెంచి సమాజంలో చిచ్చు పెట్టేందుకు సాక్షి పేపర్ ఎడిటర్ మురళి వైసీపీ నేతలతో కలిసి నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని తెలిపారు. ఈమేరకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయికి ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో ద్వేషాన్ని రెచ్చగొట్టి హింసాత్మక ఘటనలకు పురికొల్పేలా కుట్ర చేసిన సాక్షి పత్రిక ఎడిటర్ మురళీపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.









## గన్నవరం విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘనస్వాగతం

అమరావతి: ఈ నెల 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం హైదరాబాద్ నుంచి ఉండవల్లి నివాసానికి వచ్చారు. ఎగ్జిట్ పోల్స్ విడుదలైన నేపథ్యంలో ఉత్సాహంతో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు గన్నవరం ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబుకు స్వాగతం పలికిన వారిలో మాజీమంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, గన్నవరం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, పెడన అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్, తదితరులున్నారు.



# రాష్ట్రంలో రాబోతున్నది తెలుగుదేశం కూటమి ప్రభంజనమే

**- విశ్వాసం వ్యక్తం చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): జూన్-4 ఫలితాల్లో రాబోతున్నది కూటమి ప్రభంజనమేనని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌ను మించిన సీట్లు, ఆధిక్యాలతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పుడు వైసీపీకి అసలైన కౌంట్‌డౌన్ మొదలైందని, ఫలితాల సునామీలో ఆ పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకుపోవడం ఖాయమన్నారు. మరో మూడు రోజుల్లోనే రాక్షస పాలన నుంచి ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించబోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. శనివారం విడుదలైన ఎగ్జిట్ పోల్స్‌లో మెజార్టీ సర్వేలు కూటమికే బ్రహ్మరథం పట్టడం ప్రజానాడిని, వైసీపీ పాలన పట్ల వాళ్లు ఎంత విసిగిపోయారో అనే దానికి అద్దం పట్టాయన్నారు.

తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ఎదురులేదని, ఆ పొత్తు ఖాయమైన రోజే వైసీపీ పతనానికి నాంది పడిందని... తాము ఇన్నిరోజులుగా చెబుతున్నదే నిజమైందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట నియోజక వర్గానికి సంబంధించి అధికార వైసీపీ ఎన్నికలకు ముందే చేతు లెత్తేసిందని, తుది ఫలితాల్లోనూ అదే ప్రస్ఫుటంగా కనిపిస్తుంద న్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నియోజవర్గం చరిత్రలోనే అత్యధిక ఆధిక్యంతో విజయం అందించబోతున్న చిలకలూరి పేట ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఎన్నికల్లో వారికిచ్చిన హామీలన్నీ నెరవేర్చడమే ఇక తమ ప్రాధాన్యాలుగా పెట్టుకుంటామని ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

## వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

**- ఎగ్జిట్ పోల్స్‌పై కేశినేని శివనాథ్ హర్షం**

**- జూన్ 4వ తేదిన రాష్ట్రానికి మరో దీపావళి పండుగ**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజల తీర్పు ఏంటో శనివారం సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ విషయంలో మరోసారి స్పష్టమైందని విజయవాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. లోకసభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 21 సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ప్రకటించగా అందులో దాదాపు 18 సంస్థలు కూటమికి పట్టం కట్టాయని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ కూటమికి అనుకూలంగా రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం మీడియాతో మాట్లాడుతూ... జగన్ సొంత సర్వే సంస్థలు మినహా... వైసీపీ గెలుస్తుందని ఏ సర్వే చెప్పలేదన్నారు. జూన్ 4 తర్వాత వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా ఉండదని శివనాథ్ వ్యాఖ్యానించారు. నరకాసుర చెర నుంచి రాష్ట్ర ప్రజలు బయట పడుతున్నారని, మరోసారి ప్రజలు దీపావళి పండుగ చేసుకునేందుకు సిద్ధమైయారని అన్నారు. టీడీపీ కూటమి విజయంతో ప్రజలకు మంచిరోజులు రానున్నాయని, వైసీపీ అవినీతిని కక్కిస్తామని కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళితరత్న పరిశపోగు రాజేష్, మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు ఎమ్.డి ఇర్ఫాన్, ఎన్టీఆర్ జిల్లా గౌద సాధికార సంఘం కన్వీనర్ పామర్తి కిషోర్, టీడీపీ నాయకులు ఆర్. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి రావాలని తిరుమలగిరి దేవస్థానం వరకు పాదయాత్ర

**- 16వ వార్డు**
**టీడీపీ నాయకులు, కార్యకర్తలు**



జగ్గయ్యపేట (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, కేశినేని శివనాథ్(చిన్ని) ఎంపీ కావాలని... శ్రీరాం తాతయ్య జగ్గయ్యపేట ఎమ్మెల్యే కావాలని మరియు ఉన్నత పదవులు అందుకోవాలని పెనుగొండ సతీష్ , మహంకాళి ప్రకాష్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణం 16వ వార్డు చెరువు బజారునకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు జగ్గయ్యపేట పట్టణంలో బంగారు కొట్ల సెంటర్ వద్ద గల వినాయకుని గుడి వద్ద నుండి తిరుమలగిరి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. శ్రీరాం చిన్నబాబు వినాయకుని గుడి వద్ద కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభించారు.

## ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయం

**- హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నేత గొల్ల నరసింహయాదవ్**



తిరుపతి (చైతన్యరథం): శనివారం సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయమని రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ వ్యాఖ్యానించారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, రాజధాని నిర్మాణం, పోలవరం, భావితరాల భవిష్యత్తు కోసం అన్ని వర్గాల ప్రజలు ఎన్డీయే కూటమికి పట్టం కట్టారని అన్నారు. ఇవి ఎగ్జిట్ పోల్స్ కాదు.. ఎగ్జాక్ట్ పోల్స్ అని వ్యాఖ్యానించారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజల చరమగీతం పాడబోతున్నారని అన్నారు.

## వంగ గీత ఉద్యోగాలు అమ్ముకుంటున్నారు

**ఆరోపించిన టీడీపీ నేత వర్మ**



ఎన్టీయే (చైతన్యరథం): కాకినాడ ఆసుపత్రిలో తాత్కాలిక ఉద్యోగాలను వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత అమ్ముకుంటున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ ఆరోపించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఉద్యోగాలు ఏ విధంగా భర్తీ చేస్తారని ఈఎస్ఐ డైరెక్టర్‌ను ఆయన ప్రశ్నించారు. కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని, 25 నుంచి 30 మందికి ఉద్యోగాలు ఇస్తామంటూ 10 నుంచి 20 లక్షల రూపాయల వరకు వసూలు చేశారని ఆరోపించారు. ఈ అవినీతిలో ఈఎస్ఐ డైరెక్టర్‌కు వాటా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ తరఫున విచారణ కోరతామన్నారు. 7 నియోజకవర్గాలకు సంబంధించి ఈఎస్ఐ ఉద్యోగాలు సమానంగా భర్తీ చేయాలని కోరారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. పిఠాపురంలో ఓటమి భయంతో వంగా గీత సొమ్ము చేసుకునే ఆలోచనలో ఉన్నారని వర్మ విమర్శించారు. 10 లక్షల రూపాయల చొప్పున పిఠాపురం మున్సిపాలిటీలో కూడా ఉద్యోగాలు అమ్మేశారని ఆరోపించారు.

**ఇవి ఎగ్జిట్ పోల్స్ కావు... ఎగ్జాక్ట్ పోల్స్**

## ఎగ్జిట్ పోల్స్‌పై విజయవాడలో తెలుగుతమ్ముళ్ల సంబరాలు



విజయవాడ (చైతన్యరథం): శనివారం సాంయత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్... ఎగ్జాక్ట్ పోల్స్ అని జూన్ 4వ ఇంతకంటే మెరుగ్గా ఎన్డీయే కూటమికి అనుకూలంగా ఫలితాలు రాబోతున్నాయని విజయవాడలో తెలుగుతమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 సంస్థలు సర్వే చేపట్టగా అందులో ఐదు మినహా మిగిలిన అన్ని సర్వే సంస్థలు ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ప్రకటించడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) గెలుపొందడం ఖాయమని అన్నారు. ఈ మేరకు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, ఎలపర్తి శ్రీకాంత్, కంచి ధన, పైడిశ్రీను,దివిఉమామహేశ్వరరావు, వింజమూరు సతీష్, కొడాలి వంశీ, ప్రసాద్, ఎరుబోతు రామారావు, చిరంజీవి, వినయ్,జీ శ్రీకాంత్, ఎస్ కే గౌసియా, ఎస్ డీ గౌసియా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటూ ప్రత్యేక పూజలు



రాజంపేట (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని, రాజంపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని సిద్ధవటం మండలంలోని కడప - చెన్నై జాతీయ రహదారి నందు వెలసిన శ్రీ మందగిరి శనీశ్వరుని ఆలయంలో టీడీపీ పార్లమెంట్ వాణిజ్య విభాగ అధికారి ప్రతినిధి చలపాటి చంద్ర ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మందగిరి శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య కూటమి నేతలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు అభినందనీయం

**టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య**



చీరాల (చైతన్యరథం):: పది మందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు ఎవరు నిర్వహించినా వారు అభినందనీయులని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొం దయ్య అన్నారు. మండల పరి?ధిలోని ఈపురుపాలెంలో మర్చంట్స్ అసోసియేషన్ వా రి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రోహిణి కార్తె ఎండలు, వడగాలులు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ సమయంలో దాహార్తిని తీర్చేందుకు, ఎండలకు సేదతీరేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొం దయ్య అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలు సమాప్తం..
# ముగిసిన ఏడో దశ పోలింగ్

- దేశంలో ఈసారి ఏడు దశల్లో పోలింగ్
- సాయంత్రం 6 గంటలకు ముగిసిన ఓటింగ్
- సాయంత్రం 5 గంటల వరకు 58.34 శాతం పోలింగ్



ఢిల్లీ : దేశంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ క్రతువు ముగిసింది. ఈసారి దేశంలో 7 విడతల్లో సార్వత్రిక ఎన్నికలు జరగ్గా, నేడు చివరిదైన ఏడో దశ పోలింగ్ నిర్వహించారు. జూన్ 1న (శనివారం) ఏడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతం పరిధిలోని 57 స్థానాలకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. దీంతో.. ఏప్రిల్ 19వ తేదీ నుంచి మొదలుకొని జూన్ 1వ తేదీ వరకు 44 రోజులపాటు సుదీర్ఘంగా సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. జూన్ 4వ తేదీన లోక్‌సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ (ఏపీ, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా) ఫలితాలు రానున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పించారు. సాయంత్రం 5 గంటల వరకు 58.34 శాతం పోలింగ్ నమోదైంది. చివరి దశలో ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం పరిధిలోని 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. అదే సమయంలో ఒడిశా అసెంబ్లీలో 42 స్థానాలకు కూడా పోలింగ్ జరిపారు. కాగా, అన్ని దశలకు కలిపి జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ముగిసిన ప్రధాని మోదీ 45 గంటల ధ్యానం



కన్యాకుమారి : లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగియడంతో కన్యాకుమారిలో ప్రధాని మోదీ 45 గంటల పాటు ఏకాంత ధ్యానముద్రలోకి వెళ్లిన విషయం తెలిసిందే. 45 గంటల పాటు ఆయన చేపట్టిన ధ్యానం ఇవాళ ముగిసింది. కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్‌లో ఆయన ధ్యానం చేశారు. గురువారం సాయంత్రం 6.45 నిమిషాలకు ప్రధాని మోదీ ధ్యానంలో కూర్చున్నారు. ధ్యాన సమయంలో ఆయన కేవలం ద్రవ పదార్థాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. 45 గంటల పాటు మోదీ మౌనంగానే ఉన్నారు. కాషాయ దుస్తులు, జపమాలతో ధ్యాన మండపంలో ధ్యాన ముద్రలో కూర్చుని ఉన్న మోదీ ఫోటోలు, వీడియోలు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ధ్యానంలో భాగంగా శుక్రవారం ఉదయం సూర్యోదయ సమయంలో ఆయన సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించారు. ఇవాళ మధ్యాహ్నం ధ్యానం ముగిసిన తర్వాత ఆయన వివేకానంద రాక్ మెమోరియల్ పక్కనే ఉన్న తమిళ కవి తిరువల్లూరు విగ్రహానికి పూలమాల వేసి నమస్సుమాంజలి అర్పించారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### – అత్యవసర ల్యాండింగ్



ముంబై: చెన్నై నుంచి ముంబయి బయల్దేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. దీంతో వెంటనే విమానాన్ని ముంబయిలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వారం రోజుల వ్యవధిలో ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడం ఇది రెండోసారి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 6.50 గంటలకు 112 మంది ప్రయాణికులు, సిబ్బందితో చెన్నై నుంచి ఇండిగో విమానం ముంబయికి బయల్దేరింది. కొద్ది సేపటికి విమానంలో బాంబు ఉందనే బెదిరింపు కాల్స్ వచ్చాయి. విమానంలో ఓ రిమోట్ సైతం లభ్యమైంది. వెంటనే స్పందించిన పైలట్లు ముంబయి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కి సమాచారం అందించి అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థించారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యే సమయానికి ముంబయి విమానాశ్రయ అధికారులు ఫైర్ టెండర్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. ప్రయాణికులను క్షేమంగా దించేశారు. అనంతరం రంగంలోకి దిగిన బాంబు స్క్వాడ్ సిబ్బంది... విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. విమాన్ని టెర్మినల్ ప్రాంతంలో ఉంచినట్లుగా అధికారులు తెలిపారు. ఇదే విధంగా గత వారం ఢిల్లీ నుంచి వారణాసికి వెళ్లనున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానం టేకాఫ్ కాకముందే ఈ బెదిరింపు రావడంతో అప్రమత్తమైన అధికారులు విమానం ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ల ద్వారా ఢిల్లీ విమానాశ్రయంలో ప్రయాణికులను దించారు.

## పాక్ నుండి ఎకె 47 కొనుగోలు చేసి సల్మాన్ హత్యకు లారెన్స్ బిష్ణోయ్ కుట్ర



ముంబై: బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ వద్ద ఇటీవలే కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా నటుడి హత్యకు కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా సల్మాన్‌ను టార్గెట్ చేసిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. పక్కా స్కెచ్‌తో సల్మాన్‌ను అంత మొందించేందుకు కుట్రలు పన్నుతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. సల్మాన్‌ను పన్వెల్ లోని అతని ఫామ్‌హౌస్ వద్ద హత్య చేసేందుకు బిష్ణోయ్ గ్యాంగ్ పక్కా ప్లాన్‌తో ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు సదరు వర్గాలు వెల్లడించాయి.

ఈ మేరకు పొరుగు దేశం పాకిస్థాన్ నుంచి పలు ఆయుధాలను కూడా కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఏకే-47, ఎం16, ఏకే-92 తుపాకులు, హై-కాలిబర్ ఆయుధాలను తెప్పించినట్లు తెలిపాయి. ఏకే-47 తుపాకులతో సల్మాన్ కారును చుట్టుముట్టి కాల్పులు జరిపేందుకు ప్రణాళిక రచిస్తున్నట్లు సమాచారం. లేదంటే పన్వేల్‌లోని ఫామ్‌హౌస్‌లోకి దూసుకెళ్లి సల్మాన్‌పై దాడి చేసి హతమార్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ మేరకు సల్మాన్ ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన 20 మంది రెక్కీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా సల్మాన్ కదలికలను ఎప్పటికప్పుడు గ్యాంగ్‌స్టర్స్‌కు చేరవేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం వీరి కోసం పోలీసులు గాలింపు చేపడుతున్నారు.

## నాగ్‌పూర్‌లో 54 డిగ్రీల ఉష్ణోగ్రత నిజం కాదు

### వాతావరణ శాఖ



నాగ్‌పూర్: దేశంలో వేసవి తీవ్రత విపరీతంగా ఉంది. పలు రాష్ట్రాల్లో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. దీంతో గతంలో లేనంత రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ లో గల ఓ వాతావరణ స్టేషన్‌లో గురువారం ఏకంగా 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చూపించింది. దీంతో ప్రజలు హడలిపోయారు. అయితే, అది నిజం కాదని ఆ తర్వాత వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతను నమోదు చేసే సెన్సర్ సరిగా పనిచేయడం లేదని స్పష్టతనిచ్చింది. నాగ్‌పుర్‌లో భారత వాతావరణ విభాగం నాలుగు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్స్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో రెండింట గురువారం అసాధారణ ఉష్ణోగ్రతలు చూపించాయి. సోనేగావ్‌లోని ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌లో 54 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా.. ఉత్తర అంబాజరీ రోడ్డులోని ఐఎండీ కేంద్రంలో రికార్డు స్థాయిలో 58 డిగ్రీలు నమోదైంది. మిగతా రెండు స్టేషన్లలో 44 డిగ్రీల ఎండలు ఉన్నట్లు రికార్డయ్యింది. దీంతో ఈ వార్త దేశమంతా వైరల్‌గా మారింది. శుక్రవారం సాయంత్రం దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. "మే 30న 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవ్వడం నిజం కాదు. దీన్ని అధికారికంగా ధ్రువీకరించట్లేదు. నాగ్‌పుర్‌లో ప్రాంతీయ వాతావరణ కేంద్రం నిర్వహిస్తున్న వాతావరణ స్టేషన్‌లో ఉష్ణోగ్రతలు నమోదయ్యే సెన్సర్ సరిగా పనిచేయడం లేదు. దాన్ని బాగు చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఒక్కోసారి అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ సెన్సర్లు తప్పుడు ఉష్ణోగ్రతలు నమోదు చేసే అవకాశముంది. అప్పుడు సమీపంలోని మరో వాతావరణ స్టేషన్‌లో నమోదైన రికార్డులతో సరిపోల్చుకుంటాం. నాగ్‌పుర్‌లో 54 డిగ్రీలు ఇలా సెన్సర్ల తప్పిదం వల్లే నమోదయ్యాయి. సమీపంలోని మరో స్టేషన్‌లో 44-45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది" అని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఇటీవల ఢిల్లీలోని ముంగేష్‌పుర్‌లో 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన సంగతి తెలిసిందే. ఢిల్లీ చరిత్రలో ఇదే అత్యధికం కావడంతో వాతావరణ శాఖ స్పందిందించి. ఆ వాతావరణ స్టేషన్‌లోని సెన్సర్ సరిగా పనిచేస్తుందో, లేదో తనిఖీ చేస్తున్నట్లు తెలిపింది. ఇప్పుడు నాగ్‌పుర్‌లోనూ తప్పుడు ఉష్ణోగ్రతలు నమోదవ్వడంతో.. వాతావరణ శాఖ ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల పనితీరు చర్చనీయాంశంగా మారింది.

## ఆ ఫొటోను వెంటనే తొలగించండి

### - కస్టమర్‌కు ఎస్‌బీఐ వార్నింగ్




ముంబయి: సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఫొటోను వెంటనే డిలీట్ చేయాలంటూ ఒక వినియోగదారుడిని ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐ హెచ్చరించింది. దానిని ఎవరైనా దుర్వినియోగం చేస్తే..అతడే బాధ్యత వహించాల్సి వస్తుందని వెల్లడించింది. ఇంతకీ ఏం జరిగిందంటే? రాజస్థాన్‌కు చెందిన ఓ వ్యక్తి ఇటీవల దగ్గర్లోని ఎస్‌బీఐ బ్రాంచ్‌కు వెళ్లాడు. తాను వెళ్లిన సమయంలో సిబ్బంది ఎవరు విధుల్లో లేకపోవడంతో తీవ్ర అసహనానికి గురయ్యాడు. దాంతో వెంటనే ఖాళీ క్యాబిన్లతో ఉన్న ఆ ప్రాంగణాన్ని ఫొటో తీశాడు. లలిత్ సోలంకి పేరిట ఉన్న ఎక్స్ ఖాతాలో షేర్ చేసి, ఆగ్రహాన్ని వెళ్లగక్కాడు. "అప్పుడు సమయం మధ్యాహ్నం మూడు గంటలవుతోంది. సిబ్బంది లంచ్‌కు వెళ్లారు. విచిత్రమేమిటంటే. మాకు లంచ్ బ్రేక్ లేదని ఎస్‌బీఐ చెప్తుంటే, సిబ్బంది కలిసికట్టుగా భోజనం చేయడానికి వెళ్లారు. ఈ ప్రపంచం పూర్తిగా మారిపోవచ్చు. కానీ... మీ సేవలు మాత్రం మారవు" అని పోస్టు పెట్టాడు. సదరు వినియోగదారుడికి కలిగిన అసౌకర్యంపై చింతించిన బ్యాంక్... ఫొటో షేర్ చేయడంపై మాత్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. "మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. భద్రతాకారణాల దృష్ట్యా బ్రాంచ్ ప్రాంగణంలో ఫొటోలు, వీడియోలు తీయడం నిషిద్ధమని గమనించండి. అది దుర్వినియోగం అయితే బాధ్యత మీదే. సోషల్ మీడియా ఖాతాల నుంచి దానిని తొలగించాలి" అని హెచ్చరించింది. కానీ అప్పటికే ఆ ఫొటో వైరల్ కావడం, పలువురు కామెంట్లు పెట్టడం జరిగిపోయింది. అసలు బ్యాంక్ బ్రాంచుల్లో మధ్యాహ్న భోజన సమయం ఏంటని ఈ సందర్భంగా ఓ నెటిజన్ ప్రశ్నించారు. తమ బ్రాంచుల్లో సిబ్బంది లంచ్ కోసం నిర్దిష్ట సమయం అంటూ ఏదీ లేదని ఎస్‌బీఐ బదులిచ్చింది. వినియోగదారులకు నిరంతరంగా సేవలు అందించేక్రమంలో ఆ సమయాలు మారుతుంటాయని తెలిపింది.



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

విజయవాడలో
డయేరియా మరణాలు
**ఆందోళనకరం**
ప్రభుత్వ యంత్రాంగం వెంటనే
సమస్యపై దృష్టిపెట్టాలి:
చంద్రబాబు

4

### ఎగ్జిట్ పోల్స్

# ఎన్డీయే కూటమి ప్రభంజనం

- చంద్రబాబే ముఖ్యమంత్రి అన్న రాష్ట్ర ప్రజలు
- కూటమికి 106 నుండి 161 శాసనసభ సీట్లు లభించే అవకాశాలు
- తెదేపాకు అసెంబ్లీలో స్పష్టమైన మెజార్టీ సంకేతాలు
- 13 ఉమ్మడి జిల్లాలకు 11 జిల్లాల్లో కూటమి భారీ ఆధిక్యం
- 15 నుంచి మొత్తం 25 లోక్ సభ సీట్లలో గెలుపు సూచనలు
- రాష్ట్రంలో కూటమిదే విజయమన్న దాదాపు 20 సర్వేలు

- పూర్తి కథనం 2లో..



## హ్యాట్రిక్ దిశగా ప్రధాని మోదీ

- నెహ్రూ, వాజ్‌పేయి రికార్డును సమం చేయనున్న మోదీ
- ఎన్డీయే కూటమిదే భారీ విజయమన్న ఎగ్జిట్ పోల్స్
- గత ఎన్నికలకు మించి ఈసారి ఫలితాలు
- ఎన్డీయేకు 350కి పైగా సీట్లు
- దక్షిణాదిన బీజేపీకి పెరగనున్న సీట్లు

- పూర్తి కథనం 3లో..

## అధికారం అండతో పేదల భూములు కొట్టేసే కుట్ర

- విశాఖ భూ దందా సూత్రధారి సీఎస్‌పై ఏసీబీ కేసు నమోదు చేయాలి
- ఆరోపణలు వస్తే నిరూపించుకోకుండా బెదిరింపులు
- కౌంటింగ్ సక్రమంగా జరగాలంటే సీఎస్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలి
- భూ మాయపై విచారణకు గవర్నర్ ఆదేశించాలి
- టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య డిమాండ్



- వివరాలు 5 లో..

## వైసీపీకి ఝలక్!

- సీఈసీ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు
- పోస్టల్ బ్యాలెట్లపై వైసీపీ పిటిషన్ కొట్టేసిన న్యాయస్థానం

2



### గద్దె దిగేముందూ జనంపై కరెంటు చార్జీల భారం

జగన్ రెడ్డిపై టీడీపీ వాణిజ్య విభాగం నేత దూండి రాకేష్ ధ్వజం

- అరాచక పాలన ముగిసింది
- వైసీపీ నేతల కలలో కూడా చంద్రబాబే
- చంద్రబాబు ఎక్కడికి వెళితే జోగికెందుకు?
- అందరి లెక్కలూ తేలుస్తాం

5





### తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ పోటా పోటీ!

- మూడోస్థానంలో బీఆర్ఎస్
- ఎగ్జిట్‌పోల్ అంచనాలు

- వివరాలు 3 లో..

## సజ్జలపై ఎఫ్ఐఆర్‌తో షాక్‌లో వైసీపీ నేతలు

- అది జీర్ణించుకోలేకే సాక్షిలో చంద్రబాబుపై తప్పుడు రాతలు
- దమ్ముంటే చంద్రబాబుపై ఫిర్యాదు చేసుకోవచ్చు
- సొంత పత్రికలో ఇష్టం వచ్చినట్లు రాయడం సిగ్గుచేటు
- సాక్షిపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు
- తప్పుడు రాతలకు, వైసీపీ నేతల తప్పుడు పనులకు గుణపాఠం తప్పదు
- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు స్పష్టీకరణ



- వివరాలు 4 లో..